ఆంధ్ర పత్రిక త్రివార పత్రిక
సంవత్సర చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములు 6-50 7-80

304151
శనివారం
17-11-'73
THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRASS VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం: 60
సంచిక: 219
(ఆదివారం 4 పేజీలు 16 పైసలు
(సమీపాంధ్రలో 21 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
ప్రతినెల తప్పక చదవండి

బడ్జెట్ లోటు తగ్గింపునకు కిరోసిన్‌పై సుంకం హెచ్చింపు: శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 16: బడ్జెట్‌లో లోటును తగ్గించడానికి ఉద్దేశించిన చర్యలలో మోటారు స్పిరిట్‌పై, కిరోసిన్‌పై ఎక్సయిజు సుంకం హెచ్చింపు ఒకటని ఆర్థికమంత్రి శ్రీ వై.బి.చవాన్ నేడిక్కడ లోక్‌సభలో గోధుమ విక్రయ ధర పెంచడం తెలియచేశారు.

శ్రీ మవలంకర్ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ 1973 అక్టోబర్ నాటికి కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లోటు 541 కోట్ల రూపాయలని, ఆ క్రితం సంవత్సరం అదే కాలానికి లోటు 434 కోట్ల రూపాయలని చెప్పిరించారు.

లోటు తగ్గింపునకు తీసుకొన్న మిగతా చర్యలను ఆయన యిలా వివరించారు:

1. ప్రణాళికకు సంబంధించిన, సంబంధించని వ్యయాలలో పొదుపు పాటించడం ద్వారా ప్రభుత్వ వ్యయంలో దాదాపు 400 కోట్ల రూపాయలు తగ్గించడం.

2. 1972 లో దుర్భిక్ష ప్రాంతాలలో ప్రారంభించిన సహాయ పనులను నిలిపివేయడం ఈ సంవత్సరం అతివృష్టికి, అనావృష్టికి గురైన ప్రాంతాలలో రాష్ట్రాలు తలపెట్టిన సహాయ కార్యక్రమాలను ఆర్థిక సమస్య పరిమితులను తరిగి విధించడం.

3. ఆహారసంస్థకు రెట్టించదగిన సబ్సిడీ తగ్గడానికి పిలుగా చిరుధాన్యం, ముతకధాన్యాలు, గోధుమ విక్రయ ధర పెంచడం.

4. మోటారు స్పిరిట్, కిరోసిన్‌లపై ఎక్సయిజుసుంకం హెచ్చించడం.

సెంట్రలైయిస్ ఉత్పత్తులపై కొత్త సుంకాలు విధించడం, ఆహారధాన్యాల విక్రయ ధర పెంచడం ధరల పెరుగుదలకు కారణమవుతాయనే ఆందోళనను శ్రీ మవలంకర్, శ్రీ పి.వెంకటసుబ్బయ్య వ్యక్తం చేశారు.

పూర్తి కావస్తున్న లాభదాయకమైన సహాయ పనులు ఆపరాదని కొందరు సభ్యులు కోరారు.

ఇంకా పూర్తి కావలసి వున్న పనులను రాష్ట్రాలు మామూలు పథకంలోకి చేర్చాలని శ్రీ చవాన్ సూచించారు.

ప్రభుత్వ వ్యయ నియంత్రణ పథకం అనుకొన్నట్లే సాగుతున్నదని, అయినా దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

శ్రీ వేంకటేశ్వరునికి రు 1648 లు రాబడి

తిరుమల, నవంబరు 16: ఈ ఏడాది 9 రోజులు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా, భక్తులు గుర్తుంచి ఆలయంలోని హుండీలో వేసిన కానుకల రూపేణా శ్రీ వేంకటేశ్వర స్వామికి రు. 16,48,000 లు రాబడి వచ్చింది.



నాయకుని ఎన్నికకు 24. 25 తేదీలలో పార్టీ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16: తమ పార్టీ కాంగ్రెసుపక్ష సమావేశం, నాయకుని ఎన్నిక విషయంలో ఒక తీర్మానం చేయడానికి నవంబరు 24 లేక 25 వ తేదీన జరుగగలదని రాజధానిలో వర్గాలలో ఇవాళ వినిపిస్తున్న వార్తలు తెలుస్తున్నవి.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు ఇవాళ కలుస్తారని, ఆ సమావేశంలో వారి రాజీనామా వ్యవహారం గూర్చి నిర్ణయం జరగవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తుంది. ఆ సమావేశంలో నాయకుని నిర్ణయించే బాధ్యత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి అప్పగించుతూ తీర్మానము చేసి అవకాశాలు వున్నవంటున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ, దేశ వ్యవహారాలమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఆ సమావేశానికి హాజరు కాగలరనుకుంటున్నారు. ఇదివరలో అనుకున్నట్లు, కేంద్రమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ రావడం లేదని తెలుస్తున్నది.

ప్రధానమంత్రికి అధికారం ఇచ్చాక, ఆమె చెప్పినవారిని ఎన్నుకునే అవకాశాలు ఇప్పటికీ బాగా వున్నాయనే చెబుతున్నారు.

ప్రధాని నిర్ణయానికి కట్టుబడి ఉంటామంటూనే పోటీకి వివిధ వర్గాల సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16: నాయకుని నలుగురూ కూర్చుని నిర్ణయించుకోవడం మంచిదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న చెప్పిన మాటలకు రాజకీయ వర్గాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.

నాయకుని నిర్ణయాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికే వదిలిపెడుతున్నామని అన్నివర్గాల వారు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ వచ్చినప్పుడు చెప్పినా, వారు ఇప్పుడు ఒక పేరు నిర్ణయిస్తున్నారనుకోలేక, మిగతా వారంతా ఏకమై వారు కూడదనే పరిస్థితి వచ్చినది. ప్రజలకు అంగీకారమైన వారు కావాలని అనడంలో కొత్త స్వారస్యం కనిపిస్తూనే వుంటున్నారు. ప్రత్యేకవాదులు శ్రీ పి. వి. నరసింహారావు మటుకు నాయకులుగా కూడదని, మరెవరినైనా ప్రధాని నిర్ణయించాలని అనుకున్నారట. మొదట్లో శ్రీ వెంగళరావు అయినా, శ్రీ రామచంద్రారెడ్డి అయినా అని అనాలని అనుకుని ఆ విధంగా చెప్పడం సమంజసం కాదని, శ్రీ నరసింహారావు తప్ప మరెవరైనా అనే మాట అన్నారు.

ఇప్పుడు శ్రీ వెంగళరావును అధిష్ఠాన వర్గం నిర్ణయిస్తాందనే వార్త వచ్చేసరికి నాయకత్వానికి ఒక అభ్యర్థి అయిన శ్రీ జె. చొక్కారావు ఢిల్లీ వెళ్ళారు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విషయంలో తమ అభిప్రాయాన్ని అధిష్ఠాన వర్గానికి చెప్పారని అనుకుంటున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులు, శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరులు, శ్రీ చొక్కారావు అనుచరులు ఢిల్లీలో శ్రీ వెంగళరావు నాయకులు గాకూడదని చెప్పినట్లు ఇక్కడ వినిపిస్తోంది. శ్రీ పి. వి. నరసింహారావు నాయకులుగా కొనసాగాలని, ఆయన కొనసాగితేనే బలహీనవర్గాలకు బలం వస్తుందని చెప్పిన నరసింహారావు వర్గం వారు నాయకుని ఎన్నిక సందర్భంలో పోటీకి సిద్ధమవుతున్నట్లు వారి నాయకులొకరు చెప్పారు. మాజీ మంత్రి శ్రీ పి. సామశేఖర్ బసలో మొన్నరాత్రి శ్రీ నరసింహారావు అనుచరులు దాదాపు ఏభై మంది సమావేశమై 'హుషారు'గా ఉండాలని, అవసరమైతే పోటీకి తయారుగా ఉండాలని అనుకున్నట్లు తెలుస్తోంది. సభకు మాజీ మంత్రులు దేవానందరావు ప్రభృతులు వెళ్ళారు. శ్రీ మండలి శ్రీ భాట్టం, శ్రీ ఆనెం వెంకటరెడ్డి కూడా వెళ్ళారు.

కొన్ని వర్గాల వారు జిల్లాల వారీ తమ బలాబలాలను సమీక్షిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది. శ్రీ బ్రహ్మానందరెడ్డిని అనుకున్న ప్రకారం కేంద్ర మంత్రివర్గంలోకి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తీసుకోనందుకు, నాయకత్వ సమస్యతో దాన్ని ముడి పెట్టినందుకు బ్రహ్మానందరెడ్డి అనుచరులు కినుక పూని ఉన్నారు.

అవసరమైతే గుజరాత్ పరిస్థితి ఇక్కడ ఏర్పడవచ్చని ఒక శాసనసభ్యుడు అన్నారు. అల్లాంటి పరిస్థితి రాకుండా అధిష్ఠాన వర్గం జాగ్రత్త పడాలని కూడా వారు చెప్పారు.

ప్రధానమంత్రి ఇష్టం వచ్చిన వారిని నాయకునిగా సూచించవచ్చునని అన్న వారం దరూకూడా వారి వారి మనస్సులలో వారి అభ్యర్థిని దృష్టిలో పెట్టుకునే ఆ మాట అన్నారు. వారు అనుకున్న పేరు రాకపోయే పరిస్థితి లేకపోతే వర్గం వారు పోటీకి సిద్ధమవుతున్న లక్షణాలు అప్పుడే గోచరిస్తున్నాయి. శ్రీ జలగం వెంగళరావు నిన్న మధ్యాహ్నం ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలుసుకున్నారు. ప్రధాన మంత్రిని కూడా కలుసుకుంటారని వారి అనుచరులు తెలుతున్నారు.

ఇప్పటి సూచనల ప్రకారం డిశంబరు మొదటి వారం చివర వరకు ప్రభుత్వం ఏర్పాటు ఆలస్యం కావచ్చునని ఇప్పుడు ఇక్కడ అనుకుంటున్నారు. నవంబరు 19వ తేదీ నైనా అది సాధ్యమనే భావం ఇప్పటి వాతావరణాన్ని బట్టి కనిపించడం లేదు. ఉద్రేకాలు మళ్ళీ పెరిగిపోతున్నాయి. ఆరు సూత్రాల పథకం, దాని అమలు పేరు చెప్పే 'నేను సమర్థంగా దాన్ని అమలు చేయగలను' అంటే 'నేను చేయగలను' అనే దోరణిలో ప్రచారాలు జరుగుతున్నాయి. మళ్ళీ అంతా ప్రధానమంత్రే సమర్థ డైనవో నిర్ణయించాలనే వల్లనే పాడుతూనే ఉన్నారు. మొత్తానికి నాయకత్వం నిర్ణయం వ్యవహారం మళ్ళీ రభసలో పడింది. ఇదేమో కొత్తగాదు ఆంధ్రప్రదేశ్‌కి. ఎవరు నాయకుడు గావాలో అంతా ఒక్కమాట చెప్పగల స్థితిలో లేరు గాని ఏవరు అక్కర్లేదో చెప్పగల స్థితిలో ఉన్నట్లు కనిపిస్తున్నది. పార్టీలో ఎవరికీ బలం ఉంటే వారే నాయకుడు అనే సూత్రాన్ని అధిష్ఠానవర్గం పాటిస్తే ఇన్ని పాట్లు వారికి వచ్చేవి గావు. కావలసింది కేవలం ఒక్క సంఖ్యాబలం కాదని, ఉభయ ప్రాంతాలకు ఆమోదయోగ్యులైన వారు అవసరమని కేంద్రం సూత్రంగా పెట్టుకున్నందువల్ల ఈ చిక్కులు వారికి వచ్చినట్లు కనిపిస్తున్నది. ప్రజాస్వామ్యంలో పోటీకి జడవనంటిన పని లేదని, అధిక సంఖ్యాకులచే ఎన్నుకోబడిన వారికో అల్పసంఖ్యాకులు సహకరించకపోతే ప్రజాస్వామ్యం చిరకాలం మనజాలదని ఒక శాసన సభ్యుడు అన్నాడు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు, శాసన సభ్యులు తీర ప్రజగా నిన్న కలుసుకుని, వారి మనస్సులో ఏమున్నదో తెలుసుకోవాలని చూశారు. ఎందరు ఆయన అంతరంగాన్ని తెలుసుకున్నారో తెలియదు. తొణక్కుండా, బెణక్కుండా ఆయన మనస్సులో ఉన్న భావాలు రాష్ట్ర శ్రేయస్సు గూర్చి ఆయన సూచనప్రాయంగా చెబుతూనే వచ్చారని వారిని కలుసుకున్న వారొకరు అన్నారు. ఈ రోజు శ్రీ నరసింహారావు, శ్రీ వెంగళరావు, శ్రీ చొక్కారావు గారలు ఢిల్లీ నుంచి వస్తారని వారి అనుచరులు భావిస్తున్నారు. శ్రీ రామచంద్రారెడ్డిని నిన్న అనేకమంది కలుసుకున్నారు.

"ఉభయ ప్రాంతాలను కూడగట్టుకుని వెళ్ళగల సమర్థులు మీరే. మళ్ళీ మీరే ఈ భారం వహిస్తే బాగుంటుంది" అని కొందరు శాసన సభ్యులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో నిన్న అన్నారట. "నా వల్ల వదిలెయ్యండి" అని ఆయన వారికి స్పష్టంగా చెప్పారని తెలుస్తోంది.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని నిన్న కలుసుకున్న వారిలో శ్రీ నాసిరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, శ్రీ శీలం సిద్ధారెడ్డి కూడా ఉన్నారు.

ఇదిలా ఉండగా నాయకత్వ సమస్యపై 'నిజమైన ఏకాభిప్రాయం' కుదరాలని, లేని పక్షంలో ఈ వ్యవహారాన్ని పోటీ ద్వారా తేల్చుకోవాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరులు భావిస్తున్నట్లు ఈ వర్గానికి చెందిన సభ్యులొకరు తెల్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని నిన్న శాసన సభాపతి శ్రీ పీదతల రంగారెడ్డి, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి, మాజీ మంత్రులు శ్రీయుతులు పి. బసిరెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి, మండలి కృష్ణారావు, భట్టం (శ్రీరామమూర్తి), మహేంద్రనాథ్ విడివిడిగా కలుసుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గూర్చి సమాలోచన జరిపారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డిని కలుసుకున్న వారిలో శ్రీయుతులు నారపరెడ్డి, ఎం. ఆర్. అప్పారావు, జైపాల్ రెడ్డి, భీమారావు, దేవానందరావు, సీటర్‌పాల్, ఎన్. పి. నాగిరెడ్డి, హబీబుల్లాఖాన్, ఎం. టి. రాజ, కాజా రామనాథం, పి. ఉమారెడ్డి, కె. రాంరెడ్డి, సి. రాజా, నరసింహం, మంటూ కృష్ణమూర్తి ప్రభృతులు ఉన్నారు.

కేంద్రసిబ్బందికొత్తవేతనాలపై నిర్బంధం ఏమీ లేదని చవాన్

న్యూఢిల్లీ, నవంబరు 16 తృతీయ వేతన సంఘం నివేదికను అమలు పరచడం ద్వారా కేంద్రప్రభుత్వోద్యోగులకు లభించే వేతనం బకాయిలను ప్రభుత్వం వద్దనే దాచుకొనమా, లేదా అనే దాంట్లో నిర్బంధం ఏమీ లేదనీ, వారి ఇష్టంవచ్చినట్లు చేయవచ్చునని ఆర్థికమంత్రి శ్రీ వై బి చవాన్ నేడు లోక్‌సభలో తెలిపారు

ఈ ప్రశ్నపై కేంద్రప్రభుత్వ ఎబందితో చర్చించాడట సంప్రదింపులు జరిపే అవకాశం లేదని ఆయన అన్నారు

శ్రీ ప్రమోద్‌చంద్ర, శ్రీ హెచ్ పి. సౌరాష్ట్రలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, [illegible] ప్రభుత్వం అమలు జరపడానికి తగు చర్యలు కొనసాగుతున్నాయని ఆర్థికమంత్రి చెప్పారు ఇందుకు కావలసిన ఆదేశాలు జారీ చేయబడుతున్నాయన్నారు

శ్రీ ఏ బి వాజ్‌పేయి వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, నగర పరిహార భత్యం సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి తెలియజేశారు

గ్రాట్యుయిటీ ట్రస్టు నిధుల ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 16: కొత్త గ్రాట్యుయిటీ ట్రస్టు నిధులను సృష్టించాలని ప్రభుత్వం నియమించిన ఒక పరిశీలనాబృందం ఏర్పరుచేసింది. చిన్న, మధ్యరకం సంస్థల యజమానులు మినహా తతిమావారు వీటిని ఏర్పాటుచేయాలని ఈ బృందంచేసిన ఈ సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తున్నది. చిన్న మధ్యతరహాసంస్థల యజమానులు జీవిత బీమాకంపెనీలతో ఒప్పందములు చేసికొనవచ్చునని కొన్నిగురించి వస్తుందానికి రావాలని బృందం సూచించింది

కార్మిక ఉప మంత్రి శ్రీ బాలగోవింద్ శర్మ నేడు లోక్‌సభలో ఈ సమాచారం వెల్లడిస్తూ బృందం నివేదిక ఈ నెల 24 న కార్మిక మంత్రుల సమావేశంలో చర్చకు రాగలదని తెలిపారు.

సిబ్బంది వైఖరి

వేతనసంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి ఇవ్వవలసిన బకాయిలలో కొంత మొత్తాన్ని దాచుకోవాలని ఆర్థికశాఖ చేసిన ప్రతిపాదనను సిబ్బంది ప్రతినిధులు తిరస్కరించారు.

ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. యార్డీ నిన్న ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో సిబ్బంది ప్రతినిధులు, సిఫార్సులపై ప్రభుత్వం చేసిన మార్పులు సరిపోవని తాను భావిస్తున్నందువల్ల తామీ ప్రతిపాదనకు అంగీకరించలేమని చెప్పారు.

బకాయిలలో సగభాగాన్ని జనరల్ ప్రావిడెంట్‌ఫండ్‌లోగాని, ప్రత్యేక అకౌంటులోగాని దాచుకోవాలని ఆర్థికశాఖ సూచించినట్లు తెలుస్తోంది.

వేతనసంఘం సిఫార్సులపై ప్రభుత్వం క్షుణ్ణంగా నిర్ణయాలుచేసే వివిధ శాఖలకు, మంత్రిత్వశాఖలకు ఈమధ్య తెలియజరచింది.

జీవనవ్యయం పరిహారభత్యాన్ని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు నవంబరు 1 నుంచికాక, జనవరి 1 నుంచి అమలుపరచాలని కూడా సిబ్బంది తరపు ప్రతినిధులుకోరారు.

ఆర్థికశాఖ కార్యదర్శి సూచనను పరిశీలించగలమని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

వేతనసంఘం సిఫార్సులను ప్రభుత్వం చేసిన మెరుగుదలతో అమలుపరచడంవల్ల సంవత్సరానికి రు. 221 కోట్లు ఖర్చు కాగలదు.

పరద బాధితులకు టాంజానియా సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 16: గత వర్షాకాలంలో తీవ్రమయిన వరదలు మూలంగా కష్టనష్టాలకు గురయిన ప్రజల పునరావాసం, సహాయం నిమిత్తం టాంజానియా ప్రభుత్వం 60 వేల షిల్లింగులకు ఒక చెక్కు ఇచ్చింది. ఈ మొత్తం మన కరెన్సీలో సుమారు రు. 66 వేలకు సమానం.

దార్—ఎస్—సలాంలో భారత హైకమీషనరు ఈ చెక్కును అందుకున్నారు.

నగర జలాధారాలకు తగినంతనీరు అందని స్థితి: మేయర్ హెచ్చరిక

మద్రాసు, నవంబరు 16: ఈ ఏడు వర్షాకాలంలో నగర జలాధారాలకు తగినంత నీరు అందలేదని, వచ్చే ఏడు జనవరివరకు ఇదే పరిస్థితి కొనసాగితే ప్రస్తుతం దినసరి నీటి సప్లయి 50 మిలియన్ గాలన్లకు 25 మిలియన్ గాలన్లకు తగ్గించవలసివస్తుందని మద్రాసు మేయరు శ్రీ ఆర్. ఆరుముగం నేటి మధ్యాహ్నం పత్రికలవారికి చెప్పారు.

వర్షాలు కురవనిపక్షంలో, నీటి సరఫరా మెరుగుదలకు, రూ 52 లక్షల ఖర్చుతో అత్యవసర చర్యలను రూపొందించామని శ్రీ ఆర్. ఆరుముగం చెప్పారు. వచ్చే సంవత్సరము మే వరకుగూడా తగిన వర్షాలులేని పక్షంలో కార్పొరేషన్ నీటిసప్లయిని 12 మిలియన్ గాలన్లకు తగ్గించవలసి రావచ్చుననిగూడా ఆయన పేర్కొన్నారు.

బొంబాయిలో బంగారం ధర తగ్గుదల

బొంబాయి, నవంబరు 16: అంతర్జాతీయ బంగారం మార్కెట్లలో ద్వంద్వధర విధానమును అంతంచేసిన ప్రభావం నెమ్మదిగా కనిపించి బంగారంధర బాగా తగ్గింది. వర్తకులు మొన్నటి ధర తగ్గుతుందని ఆశించారు. వెండి విషయంలో మార్పు ఏమీ లేకుండా స్తబ్ధంగా వుండిపోయింది.

స్టాండర్డు బంగారం ధర రు. 356 నుండి 346 కు పడిపోయింది. ప్రయిమరీకి రు. 345 కు బదులు రు. 337 చెవుతున్నారు. సవరన్‌ధర మార్పు లేకుండా రు. 325 వద్ద నిలిచివుంది.

5వ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో రు. 37250 కోట్ల ఖర్చుకు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 16: ఐదవ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో రు. 37250 కోట్లు పెట్టుబడి ఖర్చును ప్రణాళికా సంఘం నిన్న ఆమోదించింది. సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు. 1972—73 ధరల సగటు ప్రాతిపదికగా ఈ ఖర్చు 1974—79 మధ్యకాలంలో జరుగుతుంది.

రెండు గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో ప్రణాళిక లక్ష్యాలు, పెట్టుబడుల స్వరూపం, ద్రవ్యాధారాల ప్రమాణం, విస్తరణ మరియు ప్రగతి తీరు, మొదలయిన అంశాలు చర్చకు వచ్చాయి.

ముసాయిదా ప్రణాళిక 5.5 శాతం రేటులో ఆర్థికరంగ ప్రగతి సాధించాలని ఉద్దేశించబడింది. ఇప్పుడిక దీనిని ఈ నెల 20న కేంద్ర మంత్రిమండలి పరిశీలిస్తుంది. దానికి ఒక రోజు ముందుగా ప్రణాళికా సంఘం కూడా సమావేశమవుతుంది.

ఐదవ ప్రణాళికలో ప్రయివేటు రంగం పెట్టుబడులు రు. 16 వేల కోట్లు మేరకు వుంటాయి. కనుక ఈవిధంగా మొత్తం పెట్టుబడులు రు. 53350 కోట్లు మేరకు వుంటాయి. ఏమయినప్పటికీ, ప్రణాళిక స్వరూపం ప్రభుత్వ రంగానికి సంబంధించినంత వరకు ధరల తీరు, ద్రవ్యాధారాలు బట్టి ఇంకా సవరించబడవచ్చు. ఆ పని అంతా వచ్చే ఫిబ్రవరి నాటికి ప్రణాళికా సంఘం పూర్తి చేస్తుంది.

ఆర్థికరంగంలో ప్రగతి వ్యవసాయానికి సంబంధించి 4.67 శాతం పరిశ్రమలకు సంబంధించి 8.2 శాతం వుంటుంది. ఎగుమతులు 7.6 శాతం మేరకు జరగాలని నిర్దేశించబడింది.

బకాయిల చెల్లింపులో లోటు రు. 4 వేల కోట్లు, విదేశీ సహాయం ద్వారా పూడ్చవలసి వుంటుంది. కేంద్రము, రాష్ట్రాలు అదనంగా రు. 6850 కోట్లు వరకు ద్రవ్యాధారాలను సమకూర్చుకోవలసి వుంటుంది.

ఐదవ ప్రణాళిక 1974 ఏప్రిల్ 1వ తేదీన అమలులోకి వస్తుంది.

మంత్రిమండలి ఈ ప్రణాళికను ఆమోదించాక జాతీయాభివృద్ధి మండలి దానిని పరిశీలిస్తుంది. ఆ మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా వున్నారు. వచ్చే నెల ప్రారంభంలోనే ఈ మండలి సమావేశం జరుగుతుంది. వచ్చే నెల మధ్యలో పార్లమెంటుకు నివేదించబడవచ్చునని తెలుస్తున్నది.

ధరల పెరుగుదల ప్రభావం ఐదవ ప్రణాళికపై ఏ రూపంలో వుండగలదని ప్రణాళికా మంత్రి శ్రీ ధర్‌ను పలువురు సభ్యులు గట్టిగా ప్రశ్నించారు. దానికి సమాధానంగ శ్రీ ధర్ ఈ ధరల పెరుగుదల వలన కొంత ప్రభావం తప్పక కనుపిస్తుందని చెప్పారు. ప్రణాళిక స్వరూపం, స్వభావం మార్పు చెందగల అవకాశం వున్నదని, 1972—73 ధరల స్థాయి ప్రాతిపదికగా తిరిగి లెక్కలు చేయడం జరుగుతుందని మాదించారు. మరో ప్రయోగం ఫిబ్రవరి నాటికి పూర్తి కాగలదన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు సంబంధించినంతవరకు ప్రణాళిక రూపొందినంతవరకు మార్పులు చేయబడగలవని తెలిపారు. ద్రవ్యోల్బణానికి తానివ్వని విధంగా పెట్టుబడులు పెట్టాలన్న సూత్రాన్ని దృష్టిలో వుంచుకునే ముసాయిదా ప్రణాళిక రూపొందించబడిందని, ఏ ప్రణాళిక విజయవంతం గావాలన్నా ఇది అవసరమని వివరించారు. పరోక్ష ద్రవ్య పరియోగం అదుపు తప్పిపోకుండా తగు ఏర్పాట్లు చేయబడగలవని శ్రీ ఏ. పి. జైన్ ప్రశ్నకు జవాబుగా హామీ నిచ్చారు.

విమానయాన ఛార్జీలు 6 శాతం హెచ్చింపు

ఆక్లాండ్, నవంబరు 16: జెట్ ఇంధనం ఖరీదు పెరుగుదలకు అనుగుణంగా విమాన ప్రయాణ చార్జీలను 6 శాతం హెచ్చించుటకు అంతర్జాతీయ విమాన రవాణా సంఘం తాత్కాలికంగా నిర్ణయించింది.

ట్రాఫిక్ సలహాసంఘం సిఫార్సు చేసిన ఈ హెచ్చింపు సంఘం సభ్యులైన ఎయిర్ లైన్సు ఆమోదిస్తే వచ్చే జనవరి 1 నుండి అమల్లోకి వస్తుందని సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

చార్జీల పెరుగుదల వివరాలను ఒక చిన్న సంఘం తయారు చేస్తుంది

హరిజనునికి ముఖ్యమంత్రిత్వం ప్రధానమంత్రికి ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తగిన, సమర్థుడైన హరిజన నాయకుని ఎంపిక చేయాలని ఎనభై నాలుగు మంది పార్లమెంటు సభ్యులు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి విజ్ఞప్తి చేశారు.

అఖిల భారత అల్ప సంఖ్యాక వర్గాలు, బలహీనవర్గాల సామాజ్య యొక్క ఈ కోర్కెకు మద్దతుగా శ్రీ ఎన్. ఎం. తిడ్డయ్య, మరో 83 మంది సంతకాలు చేసిన విజ్ఞాపనపత్రం ఆమెకు సమర్పించ బడింది.

ఇటీవల రాష్ట్ర విభజనకు ఆందోళన జరిగిన సమయంలో రాష్ట్రంలోని మొత్తం జనాభాలో సుమారు 82 శాతం ఉన్న బలహీన వర్గాలు, అల్పసంఖ్యాక వర్గాలు కేంద్రం అండన గట్టిగా నిలబడి రాష్ట్రాన్ని చీలిపోకుండా కాపాడారని, విస్తృత పరిణామాలనుండి దేశాన్ని కాపాడారని ఈ విజ్ఞాపన పత్రం తెల్పింది.

అదీకాకుండా, హరిజనుల న్యాయసమ్మతమైన హక్కులను, ప్రయోజనాలను కాపాడవలసి ఉన్నదని ఎన్నో కబుర్లు చెబుతున్న పుటికీ దేశంలో ఎక్కడా హరిజన ముఖ్యమంత్రి లేరని ఈ విజ్ఞప్తి పత్రం తెలియజేసింది.

ప్రస్తుత పరిస్థితులలో ధనిక వర్గాలకు చెందిన ముఖ్యమంత్రి ఎవరూ రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజల మధ్యకాని, వివిధ ప్రాంతాల మధ్యకాని సమైక్యతను సాధించలేరని, ఆయన బలహీన వర్గాల గట్టి మద్దతు లేకుండా ఆరు సూత్రాల పథకాన్ని కూడా విజయవంతంగా అమలు పరచలేరని కూడా ఈ విజ్ఞాపన పత్రం తెల్పింది.

న్యూఢిల్లీ, నవంబరు 16: ఐదవ ప్రణాళికా కాలానికి సుమారు రు. 34 కోట్ల మేరకు ప్రాజక్టు మరియు సాంకేతిక పథకాన్ని సమకూర్చగలమని డెన్మార్కు సూచించింది.

సిజువాకాల్పుల్లో 5 గురిమృతి: 18 మంది జవాన్ల అపహరణ

ధన్‌బాద్, నవంబరు 16: సిజువా వద్ద సింహభూంకు తూర్పు వద్ద 3000 మంది ప్రజలపై నిన్న మధ్యాహ్నం కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం కాల్పులు జరిపినప్పుడు 5 గురు బాగ్గు గని కార్మికులు మరణించారు. మరో 8 మంది గాయ పడ్డారు. మొత్తం 50 రవుండ్లు కాల్పు జరిపబడ్డాయి. కాల్పులకు గురి అయిన వారిలో స్త్రీ కార్మికులు గూడ వున్నారు.

ముగ్గురు జవాన్లకు బాణాలు, రాళ్ళు దెబ్బలు తగిలాయి.

భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ ప్రాంత మేనేజరు కార్యాలయంలోకి, ఇళ్ళంబులు ధరించిన కార్మికులు బలవంతంగా ప్రవేశించ ప్రయత్నించినప్పుడు భద్రతా దళం కాల్పులు జరిపినట్లు అధికార వర్గాలు చెప్పున్నాయి. ఈ కార్మికులు అక్కడికి దగ్గరలో వున్న బి. సి. సి. యల్‌కు చెందిన అంగార పత్రకారికి చెందినవారు. ఈ నెల 3వ తేదీనుండి 8బాద్ జిల్లా అంతటా అమలు చేసిన 144 సి. ఆర్. పి. నిషేధాజ్ఞలను ధిక్కరించి, వారు అక్కడకు పూరేగింపుగా వచ్చారు.

మరికొన్ని శవాలు వున్నాయేమో కనుగొనేందుకు, సీజాపు ప్రాంతమంతా గాలిస్తున్నట్లు ధన్‌బాద్ డిప్యూటీ కమిషనరు శ్రీ సి. యస్. రూపా చెప్పారు.

25 మందివున్న భద్రతా దళం వ్యాంపుపై కార్మికులు దాడి జరిపి నిప్పంటించాక జరిపారని ఇద్దరాల వర్గాలు పేర్కొన్నాయి. 18 మంది జవానుల జాడ తెలియలేదు. వారిని ఎత్తుకు పోయివుంటారని అనుమానిస్తున్నారు. అయితే బ్యాంపుపై ఈ దాడి కాల్పులకు ముందు జరిగిందో లేక ఆ తర్వాత జరిందో అధికారులు చెప్పలేకపోయారు.

అంగార పత్రిక ప్రాంతంలో సంచార సాయుధ గస్తీ దళాలను ఏర్పాటు చేశారు. పరిస్థితి అదుపులో వున్నట్లు అధికారులు చెప్పారు.

యుద్ధ ఖైదీల హింస: ఇస్రాయెల్‌పై సిరియా ఆరోపణ

డమాస్కస్, నవంబరు 16: యుద్ధ ఖయిదీలను చూడటంలోను, పౌరులకు భద్రత కల్పించటంలోను ఇస్రాయిల్ జెనీవా ఒప్పందాన్ని అతిక్రమించినట్లు సిరియా ఆరోపించింది.

యుద్ధ ఖయిదీల సమస్యపై చర్చించుటకు ఇక్కడికి వచ్చిన ఐక్యరాజ్య సమితి రాయబారి రాబర్ట్ గయల్‌కు స్వాగతము చెప్పినప్పుడు సిరియా ఉపప్రధాని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ అబ్దెల్ హాలీంఖద్దం ఈ ఆరోపణ చేసినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

శ్రీ గయల్ సిరియా అధ్యక్షుడిని కలుసుకొని మధ్యప్రాచ్యంలోని ప్రస్తుత పరిస్థితిని చర్చించినట్లు ఇస్రాయిల్ జెనీవా ఒప్పందాల ఉల్లంఘన గూ

గింటల పంచాంగం

ప్రమాదిసం. కార్తీక బహుళఅష్టమి 1973 నవంబరు 17 శనివారం
సూ. అస్తమయం రా. 11-21, ఆశ్లేష సా. 9-52, పర్వ్యం రా. 9-31 ల 11 04 కు.
1973 నవంబరు 18 ఆదివారం అహోబిల నరసిం రా. 10—16. మఘ సా. 9-10, పర్వ్యం సా 5-05 ల 6-40 కు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

అనుకోకుండా యొకరిరువురు
సమకాల యుద్ధప్రయత్నము అవ మనుబంధనలు దా
రొకులకు నిని సేయుటకే
కనాయులను: సరళ ధర్మప్రభుల కెల్లన్
(మహాభారతము)

ప్రకటనాది సం. కార్తీక బహుళఅష్టమి
శనివారం

శ్రీ కామరాజ్—శ్రీమతి గాంధీ సమాలోచనలు

1969 కాంగ్రెసు చీలిక సమయంలో జరిగిన ప్రచారం మీద ఉన్నప్పటికీ ఆ చీలిక సిద్ధాంతాలది కన్న, అధికారాలది కాన్న కాన్న వీర్పడినదని నమ్మటం కష్టం. రెండు కాంగ్రెసు పార్టీల లోనూ అన్నితరాల వాదాలవి బలమైన రాజకీయశాస్త్రులు కని పిస్తారు. కాంగ్రెసు చీలిపోకుండానికి కొంతకాలం ముందు కొన్ని వారు నిజమైన పత్రికలు సమయిక్య పత్రికలు ఏమి పర్యవసానము కాంగ్రెసు పార్టీని రక్షించగలిగిన నాయకులలో శ్రీ కామరాజ్ అగ్రగణ్యులన్న నైజరిని అరలంబించారు. ఉప ఎన్నికలలో గెలిచిన శ్రీ కామరాజ్‌కి అనుసరి బల పరుస్తూ వచ్చినవారు ఎందరో ఎదురు చూసిన పదవి లభించ లేదు. కాంగ్రెసు చీలిపోయిన తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని స్వీకరించిన వర్గం ద్రావిడ మున్నేట్ర కజగమ్‌తో పొత్తు కుదుర్చుకుంది. ఎన్నికలలో కలసి పోటీ చేసిన పాత కాంగ్రెసు పార్టీ తమిళనాడులో చాలా తక్కువ సీట్లనే మాత్రమే గెలుచుకోగలిగింది. ద్రా. ము. క. లో చీలిక వచ్చిన అనంతరం తమిళనాడులో పాత కాంగ్రెసు బలం అధికం అవుతుందని వీందరో అనుకున్నారు. డిండిగల్ లోక్‌సభ ఉపఎన్నిక ఇటువంటివారి ఊహ సరికాదని సూచించింది. ద్రా. ము. క., పాత కాంగ్రెసు రెండూ కలిసి అన్నా ద్రావిడ మున్నేట్రకజగం తెచ్చుకున్న ఓట్లు తెచ్చుకొనలేక పోయాయి. ఈ ఒక్క ఎన్నిక ఫలితాలు రాష్ట్రం అంతటికీ వర్తిస్తాయని అనుకోవడం సరికాదు కాని ఆరు సంవత్సరాలనుగా అధికారం లేకుండా ఎండిపోయినవారు ఎండిపోయి అలిసిపోయి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని తిరిగి స్వీకరించటానికి ఉద్యుక్తులవటంలో ఆశ్చర్యంలేదు. భారతదేశం రాజకీయాలలో ప్రధాన స్థానం హిందీ మాతృభాషగాకల ప్రాంతం వారిదే అని ఇటీవల ఏర్పడుతూ వచ్చిన రకరకాలు మరొకసారి విరూపిస్తాయి. శ్రీ కామరాజ్ దర్శనం క్రమంగా కొత్త కాంగ్రెసులో చేరిపోవచ్చు, వారి చేరికవలన తమిళనాడు రాజకీయాలలో కొన్ని మార్పులు వస్తే రావచ్చు. దేశం మొత్తంమీద కూడా పెద్ద మార్పులు ఏవో వస్తాయని కొనటం మాత్రం సరికాదని పిస్తుంది.

ఏర్‌లైన్స్ సిబ్బందికి మేనేజిమెంట్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 16 : షిఫ్టులవారీ తి మార్పులవల్ల గత సోమవారం మరీచి ప్రతిఘటన సాగిస్తున్న సిబ్బందిపై ఇండియన్ ఏర్‌లైన్స్, అధికారయుతంగా గానీ, చట్ట ప్రకారం గానీ, చర్య తీసుకోగలమని హెచ్చరించింది.

ఈ మేరకు ఇండియన్ ఏర్‌లైన్స్ కార్యాలయాలన్నిటికీ నోటీసులు పంపించబడినాయి.

సిబ్బంది సాగిస్తున్న ఈ ప్రతిఘటనలో భాగాన క్రమశిక్షణా విరుద్ధమైన, అక్రమ పద్ధతులు వర్తలు కొన్నిటిని ఈ నోటీసులో ఇండియన్ ఏర్‌లైన్స్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సత్యమూర్తి ఉదహరించారు. పనిలోకి రావడానికి తిరస్కరించడము, నోవర్‌టైమ్ పని చెయ్యనందుకు, పండ పనిసేనంత పేరు పనిలో లేకపోవడము, మూకుమ్మడిగా గైరుహాజరు కావడము, పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద సమ్మె క్రిందికి వస్తాయని, ఇటువంటి చర్యలు చట్టవిరుద్ధమని ఆయన తెలిపారు.

ప్రస్తుత పరిస్థితి సిబ్బందికి గాని, సంస్థకి గాని శ్రేయస్కరం కాదని ఆయన హెచ్చరించారు.

కలకత్తా, హైదరాబాద్, ఢిల్లీ నగరాలలో సిబ్బంది కొందరు తాము అవిధేయతతో ప్రవర్తించడమే గాక, పై అధికారుల చట్టబద్ధమైన, న్యాయమైన ఆదేశాలను ఉల్లంఘించమని విగిలిన వారిని కూడా ప్రోత్సహించారని ఆయన చెప్పారు.

ఈలోగా నిన్న కొన్ని స్థానముల ప్రకారం, సరికొంత మంది సిబ్బంది పనుల్లోకి వచ్చినట్లు ఇండియన్ ఏర్‌లైన్స్ ప్రధాన కార్యాలయానికి అందిన వార్తల వల్ల తెలుస్తుంది.

గైరు హాజరు కావడం, పాత స్థానముల ప్రకారం పనిలోకి రావడం ఇంకా కొనసాగుతూనే వున్నప్పటికీ, మొత్తంమీద పరిస్థితి కొంత మెరుగనిపించినట్లు ఇండియన్ ఏర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇండియన్ ఏర్‌లైన్స్ ప్రాంతీయకేంద్రాల నించి వచ్చిన వార్తలను బట్టి విమాన సర్వీసులు రద్దు చేయబడినట్లు తెలుస్తోంది. బొంబాయి నుంచి సర్వీసులు ఇంకా సక్రమంగా సాగటం లేదు. బయలు దేరవలసిన దానికి 2—3 గంటలు ఆలస్యం అవుతోంది. కలకత్తాలో అన్ని ఫ్లైయిట్‌లూ, 1 నుంచి 3 గంటల వరకూ ఆలస్యం అవుతున్నాయి. కలకత్తా — హైదరాబాద్ ఫ్లైయిట్ 5 గంటలు ఆలస్యం అయింది. మద్రాసులో మాత్రం అన్ని ఫ్లైయిట్‌లు దాదాపు క్రమంగా సాగుతున్నాయి.

ఇంతలో బొంబాయి ప్రాంతం విమాన సంస్థల సిబ్బంది యూనియన్ కార్యాచరణ సంఘం సభ్యులను వెంటనే వోవర్ టైమ్ పనులను తిరస్కరించమని ఆదేశించింది. కొత్త షిఫ్టు పద్ధతి గురించి తమకు ఆలోచించడానికి తగిన వ్యవధిని యాజమాన్యం ఇవ్వలేదని సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు. అయితే నిబంధనల మేరకే పని చేయమని సంఘం సభ్యులను ఆదేశించలేదని ఆయన చెప్పారు.

విమాన సంస్థల సిబ్బంది సంఘం మద్రాస్ ప్రాంతీయ విభాగం ఒక ప్రకటనలో ప్రస్తుతపు సమస్యకు షిఫ్టు విధానం మారిస్తే చాలదని ఇంకా ఎక్కువ మందిని పనిలోకి తీసుకోవాలని, ఒకొక్కసారి సిబ్బంది రోజుకు 14—15 గంటలు పని చేయవలసి వస్తోందని తెలిపింది.

రేడియో సంగీత సమ్మేళనం ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 16: మూడు వారాల పాటు జరిగే రేడియో సంగీత సమ్మేళనం విస్తృతి శ్రీ ఆలీ అహ్మద్ హుస్సేన్, ఆయన బృందం వారి షెహనాయ్ కచ్చేరితో ప్రారంభమైంది. ఈ సమ్మేళనలో మారు గురు సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు పాల్గొంటారు.

భారత సాంస్కృతిక జీవనంలో ఇది విశిష్టమైన సంఘటన అని సమాచార, రేడియో శాఖమంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ ఉద్ఘాటించారు.

ఈ సమ్మేళనంలో పది కేంద్రాలలో 25 కచ్చేరీలు జరుగుతాయి. వాటిలో ప్రముఖ హిందూస్థానీ విద్వాంసులు, కర్నాటక విద్వాంసులు పాల్గొంటారు. అభ్యర్థనల సమర్పణలో ఈ కచ్చేరీలను రికార్డు చేస్తారు. వాటిని అనేక రేడియో కేంద్రాలు రిలే చేస్తాయి. ప్రధానంగా ఈ కచ్చేరీలను టెలివిజన్‌లో కూడా ప్రసారం చేస్తున్నారు.

ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, ఇందులో వినిపించే శ్రేష్ఠమైన దక్షిణాది సంగీతం, ఉత్తరాది సంగీతం జాతీయ సమైక్యతను ఏర్పడం చేయడానికి సాయపడుతుందని తెల్పారు.

డిశంబరు 7వ తేదీన సుప్రసిద్ధ వేణు విద్వాంసుడు శ్రీ టి. ఆర్. మహాలింగం వేణు కచ్చేరి ప్రసారం కావడంతో ఈ సమ్మేళనం ముగుస్తుంది.

ప్రజలకు ఉత్తేజము, విశ్వాసము కలిగించే నాయకునికోసం అధిష్ఠానవర్గం అన్వేషణ : బ్రహ్మానందరెడ్డి ప్రకటన

పార్లమెంటులో ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, నవంబరు 15 : ఆరవ అర్థిక సిరాలణ సంఘం నివేదికపై ప్రభుత్వ నిర్ణయాలను, ప్రణాళికా సంఘం త్వరలో రాష్ట్రాలలో సంప్రతించి రాష్ట్రాల ప్రవర్తనాలు విషయమై చేసే పునః సమీక్షణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాల నడవ ప్రణాళికల పెట్టబడులపై తుది నిర్ణయం తీసుకోనబడుతుందని నేడు రాజ్యసభలో ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

చతుర్థ ప్రణాళికలోని మొదటి నాలుగేళ్ళలో ప్రభుత్వరంగంలో మొత్తం పెట్టుబడులు 12,266 కోట్లు ఉన్నట్లు అంచనా వేయబడిందని ఆయన మరొకరి ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

న్యూస్‌ప్రింట్ లేక వార్తా పత్రికలేవీ ఆగిపోలేదు

నాలుగు వార్తాపత్రికలు కొద్ది కాలం పాటు ప్రచురణ కాకపోయినప్పటికీ ఏ వార్తా పత్రికా న్యూస్‌ప్రింటు కొరతవల్ల మూసివేయబడలేదని సమాచార, రేడియో శాఖల మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ నేడు రాజ్యసభలో తెల్పారు. ఈ నాలుగు వార్తా పత్రికలు రాజకోటలోని ఒక గుజరాతీ దినపత్రిక, జయపూర్‌లోని ఒక హిందీ దినపత్రిక, భోపాల్‌లోని సురోక హిందీ దినపత్రిక, భోపాల్‌లోని ఇంగ్లీషు దినపత్రిక అని ఆయన చెప్పారు.

ప్రయాణీకుల కార్ల ఉత్పత్తిని పెంచే సూచన

తమ ఉత్పత్తి శక్తిని సాలీనా నాలుగు వేల కార్లు పెంచడానికి అనుమతించవలసిందిగా ప్రస్తుతం ఉన్న ఒక ప్రయాణీకుల కార్ల ఉత్పత్తి సంస్థ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, మరో సంస్థ కూడా 5000 కార్ల స్థాయికి వ్యవస్థను ఉత్పత్తిని పెంచవచ్చునని నేడు లోకసభలో ప్రకటింపబడింది. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న కార్లు 46,000 మొదలుకుని 47,000 వరకు ఉన్నాయి.

ఇరాన్ నుంచి పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు

ఇరాన్ నుంచి పాకిస్తానుకు అమెరికాలో తయారైన కొన్ని ఆయుధాలు, పరికరాలు బదిలీ చేయబడినట్లు భారత్ ప్రభుత్వానికి సమాచారం అందిందని, అందులో పాకిస్తాను నుండి వెలువడిన పత్రికా వార్తలు కూడా ఉన్నాయని నేడు లోకసభలో తెలియజేయబడింది.

కరువుభత్యం సమస్య

జీవన వ్యయసూచిలో ప్రతి ఎనిమిది పాయింట్ల పెరుగుదలకు కరువు భత్యాన్ని పెంచడానికి ప్రభుత్వం సంకల్పించిందని నేడు లోకసభలో కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ బాలగోవింద్ వర్మ పునరుద్ఘాటించారు.

జీవన వ్యయ సూచి 1971 అక్టోబరులో 196 ఉన్నదని, అది ఈ ఏడాది సెప్టెంబరులో 248 కి పెరిగిందని, సెప్టెంబరుకు అఖరైన వన్నెండు నెలల్లో సగటు జీవన వ్యయసూచి 224 ఉన్నదని తెలియజేస్తూ ఉపమంత్రి ఒక ప్రకటన చేశారు.

రాజంపేట, నవంబరు 15: రాజంపేట సమితికి 2598 బస్తాల రసాయనిక ఎరువులు మంజూరైనట్లు తెలుస్తున్నది.

నిక్సన్‌కు ఇరకాటం

ఇద్దరు ఫెడరల్ జడ్జీల తీర్పు ఫలితం

వాషింగ్టన్, నవంబర్ 15: అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ తనకు వ్యతిరేకంగా ఉధృతంగా జరుగుతున్న ప్రవాహాన్ని అరికట్టడానికి ఒకవైపు సమాయత్తమవుతుండగా వేరొక వైపు ఇద్దరు ఫెడరల్ జడ్జీలు శ్రీ నిక్సన్‌ను కట్టడిచ్చిన వెట్టుగల తీర్పులు యిచ్చారు.

తాత్కాలిక అటార్నీ జనరల్ రాబర్ట్ బార్‌వా, మొదట వాటర్‌గేట్ ప్రత్యేక ప్రాసిక్యూటర్ శ్రీ అర్చ్ బాల్డ్ కాక్స్‌పై తీసుకొన్న తర్వ చట్ట విరుద్ధమని వ్యాఖ్యానించారు. శ్రీ గెర్హార్డ్ జెహెల్ తీర్పు యిచ్చారు.

వాటర్‌గేట్ ఉదంతానికి సంబంధించిన అధ్యక్ష పత్రాలను, గూఢచారి లేఖలను భద్రపరచే ప్రత్యేక అధ్యక్షునికి వుండని వాటర్‌గేట్ వ్యవహారానికి సంబంధించిన న్యాయమూర్తి శ్రీ జాన్ సిరికా అన్నారు.

శ్రీ జెహెల్ తీర్పు వల్ల శ్రీ కాక్స్‌ను తిరిగి పూర్వపు పదవిలో నియమించడానికి వీలు పడదు. కొత్త ప్రత్యేక ప్రాసిక్యూటరు శ్రీ లియోన్ జావర్‌స్కీ విధి నిర్వహణపై దీని ప్రభావం వుండదు కూడా.

ఇది ఇలా వుండగా కోర్టు అడిగిన పత్రాలను, వాటర్‌గేట్ ఉదంతంపై దర్యాప్తు జరుగుతుండగా భేటీలు పెట్టుకోవలసిందిగా శ్రీ నిక్సన్ కోరారు.

ఈ ఉదంతానికి సంబంధించిన ఆధారాలను త్వరలో పూర్తిగా నష్టపడి చెయ్యనున్నట్లు శ్రీ నిక్సన్ 75 మంది రిపబ్లికన్ ప్రతినిధులకు తెలిపారు.

ప్రమేయం వున్నవారు ఎలుగురు కూర్చుని ఒకనిర్ణయం చేసుకోవచ్చు, అధిష్ఠానవర్గం కూడా ఎవరి అభిప్రాయానికి వ్యతిరేకంగా పైనుంచి రుద్దబోవటల లేదని ఆయన అన్నారు.

అంటే నాయకత్వము కొరుకువున్న ఎలుగురు అభ్యర్థులు కూర్చుని తీర్మానించుకోవాలా అని అడుగగా, అందుకు సంబంధించినవారు అని ఆయన సమాధానం చెప్పారు.

ప్రజలు అర్థిస్తే మీరు నాయకత్వం స్వీకరించడానికి సిద్ధంగా వున్నారా అని అడుగగా, తాము రాదలచుకోలేదని ఇదివరకే చెప్పామన్నారు.

ఇప్పటి పరిస్థితులలో మార్పు వచ్చిందికనుక పునరాలోచిస్తారా అని అడుగగా, పరిస్థితి వెనుకటి హామీలా వున్నా, ఇంకో హామీలాగా వున్నా ఈ సందర్భంలో తమ మాటకు తిరుగులేదన్నారు.

ఇక్కడి నాయకత్వ నిర్ణయం కేంద్ర మంత్రి పదవిలో మీ చేరిక ముందడుగు వున్నదా అని అడుగగా అసలు చేరిక వున్నదో లేదో కాని, వున్నా లేకపోయినా అది వేరే విషయమని అన్నారు. తనమనస్సు తృప్తికరముగా పరిష్కారం కావాలనేది తమ అంతర్యమని, కేంద్ర మంత్రివర్గంలో పదవీకాలముతో దీనికి సమిత్రం లేదని అయన అన్నారు. తృప్తికరమైన పరిష్కారమేమిటని అడుగగా, సమర్థుడు ప్రజల విశ్వాసానికి పాత్రుడు అయిన నాయకుడు ఎన్నికై, అతను మంచి బృందాన్ని తన సహచరులుగా ఎన్నుకొని జాగ్రత్తగా ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేయాలింది కదా అని ఆయన అన్నారు.

నాయకత్వ నిర్ణయం ఎల్లా జరుగుతుందని అడుగగా, ఏ పద్ధతిని చెప్తారోతమకు తెలియదు కాని, ఉర్ధ్వమార్గ అభిప్రాయం తీసుకోవచ్చు, లేదా మరేమార్గాన్నైనా అవలంబించవచ్చు అని ఆయన అన్నారు.

అయితే ఈ వ్యవహారంలో మీ పాత్ర ఎంత వరకు వుంటుందని అడుగగా ఈ విషయంలో తమకు ఆలసత్వము వుండదని చెప్పామనగాని అనవసరముగా వేలుపెట్టదలచుకోలేదని అన్నారు. ఎవరినో బలపరచి, బలపెడుతున్నట్లు కనిపించి, వారుదారితప్పి 'చూడు నేను చెప్పినవాడువచ్చాడు' అంటూ భుజకీర్తులు మెరయగ మెర మెచ్చులకు పోవాలని తమకు కాంక్ష లేదని అన్నారు. ఇంకోకరు తమ అభ్యర్థి అని చెప్పుకుంటున్నా, ఆయన మీ అభ్యర్థిమటుకు ఎందుకు కాకూడదని అడుగగా ఏమో అన్నారు. అది అయితే గనుక ప్రస్తుతి అన్నారు. ఎవరు నాయకుడుగా వచ్చినా, ఆరు సూత్రాల పథకం అమలుకు తమ సహకారం వుంటుం దన్నారు. మీరు ఎన్నికల్లో ఇక్కడ వుంటున్నారని అడుగగా మాకుకష్టం కాజాలదు నాలుగు రోజులు వుండామను కుంటున్నాను అన్నారు.

పార్లమెంటు సమావేశాల వేళల్లో మార్పుకు కేంద్రమంత్రుల వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 15: పార్లమెంటు ప్రస్తుత వేళా కార్యక్రమ నిర్వహణ గంటలలో మార్పుకు కేంద్ర మంత్రి మండలి సుముఖంగా లేదని తోస్తున్నది.

ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు సమావేశం జరిగేబదులు మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 7 గంటల వరకు— ఒక గంట విరామంతో— సాగాలని ఇంతకు ముందు ఒక సూచన చేయబడింది. ఆ సూచనను మంత్రి మండలి చర్చించింది. మార్పుకు సూత్రంగా వ్యతిరేకత వ్యక్తమైనట్లు తెలిసింది.

ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ ఎన్నికలు : బహుగుణ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16 : ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికలు ఫిబ్రవరి నెలలో పార్టీ వారీగా అభ్యర్థుల పేరిట జాబితా ముందే— ఎన్నికల కమిషన్ పరిధిలో ఆ నిర్ణయించకపోతే—జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ హేచ్. ఎన్. బహుగుణ నేడు ఇక్కడ విలేకరులకు చెప్పారు.

పరిస్థితులు ఎంత ప్రయత్నించినప్పటికీ కాంగ్రెస్ ఎన్నికలలో ప్రత్యేకంగా పోటీ పడుతున్న విజయాన్ని సాధించగలదని ఆయన నమ్మకం ప్రతినిధులకు చెప్పారు.

ఎన్నికల పొత్తు ఏమైనా పుంటుందా అని ప్రశ్నించగా అది నిర్ణయించవలసినది కాంగ్రెస్ అధ్యక్షవర్గమని ఆయన అన్నారు. అంటే పి. పి. ఐ. తో మాత్రమే ఎన్నికల పొత్తు పెట్టుకుంటారని అడిగితే సాధ్యమని వ్యక్తిగతంగా తాము భావిస్తున్నామని ఆయన చెప్పారు.

జనసంఘ్, ముస్లింలీగ్ మతతత్వం గల పార్టీలని, బి. కె. డి. కులతత్వంగల పార్టీ అని, సంస్థాకాంగ్రెస్ కాంగ్రెస్‌ను ప్రస్తుత పరిస్థితికి తీసుకువచ్చిన వ్యక్తులు, శక్తులు (సాబల్యంవున్న పార్టీ అని అందువల్ల ఏ ఇతర పార్టీతోనో సర్దుబాటు సాధ్యంకాదని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగానికి వ్యక్తిగత రాజకీయఉద్దేశాలు అడ్డురావు

న్యూఢిల్లీ, నవంబరు 15: ప్రభుత్వపు కొలువు ఆశించి కుప్పు రాజకీయోద్యోగాలవారు ఆందోళన (ప్రభుత్వోద్యోగంలో చేయుకోవడానికి అనర్హులుగా భావించడం జరిగదని దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్ నిన్న లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకుసమాధానంగా తెల్పారు.

పైకి అన్న పర్యవసానాలో కూడిన ప్రమాదాలు సరాసరి ఆలోచించుకుని పని చేయవలసి వస్తుంది. కాని రేపటిన్న వాళ్ళ పెంపొందిన తోడ కార్యక్రమంలో సంబంధం ఉన్న వ్యక్తులు గాని ప్రమాదాలు సమసిపోయి కేంద్ర ప్రభుత్వం క్రింది ఉద్యోగాలకు అర్హులనియుగా భావించ బడతారని శ్రీ సింగ్ తెల్పారు.

ప్రభుత్వోద్యోగాలలో వారి పట్ల ఉదాసీనుడుగా వ్యవహరించడానికి ఉద్యోగంపట్ల కార్యకలాపంలో కాని కార్యక్రమంతోకాని సంబంధం ఉన్న వ్యక్తులు భారత పౌరసత్వమీరాలనే, సమగ్రతకు, రక్షణకు భంగకరమైన కార్యకలాపాలలో, జాతి, మతం, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ప్రజలలో వివక్ష చూపుతున్నట్లు కాని రేపటిన్న వాళ్ళ పెంపొందిన తోడ కార్యక్రమంతో సంబంధం ఉన్న వ్యక్తులు గాని ప్రమాదాలు సమసిపోయి కేంద్ర ప్రభుత్వం క్రింది ఉద్యోగాలకు అర్హులనియుగా భావించ బడతారని శ్రీ సింగ్ తెల్పారు.

ప్రభుత్వోద్యోగాలలో వారి పట్ల ఉదాసీనుడుగా వ్యవహరించడం వ్యక్తులు చేయగల వ్యక్తులు చేసే కార్యకలాపంలో కాని కార్యక్రమంతోకాని సంబంధం ఉన్న వ్యక్తులు భారత పౌరసత్వమీరాలనే, సమగ్రతకు, రక్షణకు భంగకరమైన కార్యకలాపాలలో, జాతి, మతం, కులం, లింగం, పుట్టిన ప్రదేశం ప్రజలలో వివక్ష చూపుతున్నట్లు కాని రేపటిన్న వాళ్ళ పెంపొందిన తోడ కార్యక్రమంతో సంబంధం ఉన్న వ్యక్తులు గాని ప్రమాదాలు సమసిపోయి కేంద్ర ప్రభుత్వం క్రింది ఉద్యోగాలకు అర్హులనియుగా భావించ బడతారని శ్రీ సింగ్ తెల్పారు.

కడపజిల్లాలో మరో 4 డిగ్రీ కాలేజిల స్థాపనకు అవకాశం

కడప, నవంబరు, 15 : కడప జిల్లాలో జమ్మలమడుగు, పులివెందుల రాజంపేట, రాయచోటి పట్టణాలలో డిగ్రీ కళాశాలను పెట్టుకోవచ్చునని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. జనన్నాథరెడ్డి సూచించారు.

కడపలో పాస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయ సదనం రెండేండ్ల క్రితమే అనుమతించిందని ఆయన చెప్పారు.

వచ్చేనెలమండే యిక్కడ ప్రారంభింపబడే స్త్రీల డిగ్రీ కళాశాలకు, విశ్వవిద్యాలయాన్ని బంధిత మండలాల వింధర్భంగా డా. జగన్నాథ రెడ్డి యీనెల 12వ యిక్కడకు వచ్చారు.

కాలేజి కమిటీ సభ్యులు, విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, యిక్కడ ప్రారంభించే స్త్రీల డిగ్రీ కళాశాలలో బోధన ఆంగ్లములోను, తెలుగులోను జరుగుతుం దన్నారు.

అంతకుముందు స్త్రీల డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్షుడైన జిల్లాకలెక్టరు కాలేజిని ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ జరూపరకే జరిగాయని, కాలేజికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు సమకూర్చబడుతాయని విశ్వవిద్యాలయ కమిషన్ సభ్యులకు వివరించారు.

కమిషన్ సభ్యులు యిక్కడ ప్రారంభించే స్త్రీల డిగ్రీ కళాశాల అవసరాలతో తిరిగి చూచారు. చాలా మార్పులను సూచించారు.

తరువాత, స్త్రీల డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి (ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న స్థానిక గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ మేజర్ మహమ్మద్ వదిముల్లా కమిషన్ సభ్యులకు స్వాగతం చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వెంకటయ్య సదస్సు సమన్వయపరిచారు.

స్త్రీల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరుతేదీ యీనెల 17 అని మేజర్ నదిముల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. (స్వ. వి.)

దొంగనోట్ల ముద్రణ: 5 గురి అరెసు

మధుర, నవంబరు 15: దొంగనోట్లను ముద్రించి దగ్గర వుంచుకున్నందుకుగాను నిన్న అయిదుగురిని అరెస్టు చేశారు.

వారినుండి పోలీసులు 255 అయిదు రూపాయల నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

కడపలో పట్టపగలు వకీలు హత్య

కడప, నవంబరు 15: నేడిక్కడ నాగరాజు పేటలో పట్టపగలు, మెయిన్‌రోడ్‌లో అడ్వకేటు శ్రీ ఎం. గంగిరెడ్డిని ఎవరో పొడిచి చంపారు.

వెనుకటి జిల్లా సెషన్సు జడ్జికోర్టు భవనానికి సమీపంలోనే ఈ హత్య జరిగింది.

పాత కోర్టు భవనంలోని జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టుముందే శ్రీ గంగిరెడ్డి తిరిగి మొదటగా ఆయన్ను పొడవటం జరిగింది.

ఈ హత్య సమాచారం తెలియగానే కడప అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రాజగోపాలరెడ్డి అక్కడికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు సంబంధించిన ముద్దాయిలను పట్టుకునేందుకు పోలీసు బృందాలను పంపారు.

కడపలో పట్టపగలు హత్య జరుగడం యిది మూడవసారి.

కడప న్యాయవాదుల సంఘ సభ్యులు, హత్య జరిగిన చోటుకు వెళ్లి అక్కడి పరిస్థితి చూచారు. (స్వ. వి.)

బహుజనం స్కాలర్‌షిప్పుల దరఖాస్తుల గడువు

హైదరాబాదు, నవంబరు 15 : జాతీయ బహుజనం స్కాలర్‌షిప్పులకు దరఖాస్తులు చేరవలసిన గడువును ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రాంతం విషయంలో నవంబరు 25వ తేదీవరకు, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాంతాలలో డిశంబరు 25 వ తేదీవరకు పొడిగించినట్లు ఉన్నత విద్యాశాఖ డైరక్టరు తెలియజేస్తున్నారు.

కాశ్మీరులో అల్లర్లు షేక్ అబ్దుల్లా వ్యాఖ్య

పాట్నా, నవంబరు 15 : కాశ్మీరులోని అల్లర్లు రేపు భవిష్యత్తులో అనుమానము, అస్థిరత్వానికి సంబంధించి దేశంలోని యువతరములోని అశాంతికి సూచకమని శ్రీషేక్ అబ్దుల్లా నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీ నుండి నిన్న అనంతరం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒక సంస్థకు ఒకవ్యక్తి పేరు పెట్టడం వైన కాశ్మీరులో అలజడి ప్రారంభం అయి పుండవచ్చునే అయితే కాశ్మీరులో ప్రజలు ఆర్థికత్వము వల్ల భద్రతా లోపాన్ని ఎదుర్కొంటున్నారని షేక్ చెప్పారు.

తాము జాతీయవాదిని అందువల్ల జాతి కోసం కృషి చేసే స్వేచ్ఛ తమకుపుందని ఆయన చెప్పారు. కొత్త పార్టీని ఏర్పాటు చేసే అవకాశం గాని, ఏ పార్టీలో నైనా చేరే అవకాశం గాని లేదని ఆయన అన్నారు.

మాడూరి సమస్య

జూ. కా. లో లెక్చరర్ల కొరత

(10 రూ.లు బదులు [illegible])

మా జూనియర్ కళాశాలలో 4 సంవత్సరాల నుండి ప్రిన్సిపాలు, రెండు సంవత్సరములు నుండి తెలుగు లెక్చరర్, ఎకనమిక్స్ లెక్చరరు, 6 మాసముల నుండి కెమిస్ట్రీ లెక్చరరు లేరు.

పి. వి. సత్యరావు, ఇంటర్‌మీడియట్ 2వ సంవత్సరం, (ప్రభుత్వ జూనియర్ కళాశాల, వరంగల్. (శ్రీకాకుళం (జి.)

పెళ్ళికొడుకుల బాధ

మా అత్తవారి వూరికి వెళ్ళాలంటే బస్సుదిగిరమడిచి వెళ్ళాలి. కొత్త పెళ్ళి కొడుకులకు ఇది మహా చిరాకుగావుంది.

